క్లుప్తంగా

సౌత్‌జోన్ బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక



మహబూబాబాద్ అర్బన్: ఈనెల 25న బెంగళూరులో జరిగే సౌత్‌జోన్ బాస్కెట్‌బాల్ పోటీలకు నలంద డిగ్రీ కళాశాల విద్యార్థిని చెవుల తులసి ఎంకై నట్లు నలంద విద్యా సంస్థల చైర్మన్ నూకల శ్రీరంగారెడ్డి, కరస్పాండెంట్ డాక్టర్ జోలి సత్యనారాయణ, డైరెక్టర్ జోలి సాధన బుధవారం తెలపారు. విద్యార్థిని వారు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శంకర్, పారా మెడికల్ ఇన్‌చార్జ్ కృష్ణారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీపాల్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహా పడిపూజ



మహబూబాబాద్: మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బుధవారం మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. పూజ అనంతరం స్వాములతో కలిసి శంకర్‌నాయక్ భిక్ష చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరు కాగా శంకర్ నాయక్ వారిని శాలువాలతో సన్మానించాడు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, సీతామహాలక్ష్మి, గురుస్వాములు పాల్గొన్నారు.

మంత్రికి శుభాకాంక్షలు



గార్ల: మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గూగులోత్ శ్రీనివాస్ బుధవారం హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించాడు.

ప్యానెల్ స్పీకర్‌కు..



కేసముద్రం: హైదరాబాద్‌లో ప్యానెల్ స్పీకర్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును బుధవారం ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు నద్దునూరి అశోక్‌స్టాలిన్ కలిసి శుభాకాంక్షలు తెలిపాడు.

వేతనాలు ఇప్పించాలని కలెక్టర్‌కు వినతి



నెల్లికుదురు: జిల్లాలోని వివిధ గ్రామాలల్లో పని చేస్తున్న వీఆర్‌ఏలకు పదోన్నతులు కల్పించారు, కాని ఎంప్లాయ్ నంబర్‌తోపాటు వేతనాలు ఇవ్వడం మరిచారని జూనియర్, రికార్డు అసిస్టెంట్లు శేఖర్, దివ్య, ఉమేష్ తెలిపారు. ఇదే విషయం బుధవారం కలెక్టర్ కె.శశాంకకు జిల్లాలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న మునుపటి వీఆర్‌ఏలు వినతిపత్రం అందించారు. ఎంప్లాయ్ నంబర్ ఇచ్చి, 5నెలల వేతనాలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

నివాళి



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, తదితరులు

కురవి: మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజ్) శివారు పెద్దతండా జీపీలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ సోదరుడు మాజీ సర్పంచ్ గుగులోతు కిషన్‌నాయక్ గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈమేరకు బుధవారం సత్యవతిరాథోడ్‌ను, కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించారు. కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర నాయకుడు డోలీ సత్యనారాయణ, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, సీపీఐ జిల్లా నాయకుడు నల్లు సుధాకర్‌రెడ్డి, కర్నం రాజన్న, జెడ్పీచైర్‌పర్సన్ ఆంగోతు బిందు, తదితరులు పాల్గొన్నారు.

సంతాపం

దంతాలపల్లి: మండలంలోని తూర్పుతండా గ్రామపంచాయతీలో జీపీ కార్యదర్శిగా పని చేస్తున్న గంగిశెట్టి రమేష్ అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ అప్సర్‌పాషా, కార్యదర్శులు విజయ్‌కుమార్, కృష్ణ, రమేష్, లక్ష్మికాంత్, అక్షర, వెంకటేశ్వర్లు సంతాపం తెలిపారు.

ఉపాధి పనుల్లో అవినీతి ఆరోపణలు

13వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక



ఉపాధి హామీపై ఆడిట్ నిర్వహిస్తున్న అధికారులు

మరిపెడ రూరల్: మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 13వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎంపీపీ గుగులోతు అరుణ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ఈ ఆర్థిక సంవత్సరం జరిగిన ఉపాధి హామీ పనులపై డీఆర్పీలు 10రోజులుగా చేపట్టిన ఆడిట్ రికార్డులను సభలో చదివి వినిపించారు. ఉపాధిలో జరిగిన అనేక నిధుల దుర్వినియోగం అంశాలు ప్రజా వేదికలో వెలుగులోకి వచ్చాయి. మండలంలోని తాళ్ల ఊకల్, దంటకుంటతండా, గాలివారిగూడెం, భూక్య తండా, లక్ష్మాతండా గ్రామాల్లో నిర్వహించిన ఉపాధి హామీ ఆడిట్ పారదర్శకంగా లేదని ఆయా గ్రామాల కూలీలతోపాటు గ్రామస్తులు ఆరోపించారు. అదే విధంగా పలు గ్రామాల్లో జరిగిన పనులను రికార్డుల్లో పొందు పర్చడంతో సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు వెల్లడైంది. ఒకరు కూలీ పని చేస్తే మరొకరి అకౌంట్‌లో డబ్బులు జమ అయ్యాయని సభలో బాధిత కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. మరో 20 గ్రామాల ఆడిట్‌ను నేడు గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శారద, వైస్ ఎంపీపీ అశోక్‌రెడ్డి, ఎంపీడీఓలు కేలోతు ధన్‌సింగ్, కుమార్, ఓపీఓ యాకూబ్, ఆదాం, ఎస్ఆర్పీలు సురేష్, నర్సయ్య, డీఆర్పీలు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికతో చదవాలి



పూర్ణచందర్‌ను సన్మానిస్తున్న కళాశాల బృందం

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివినప్పుడే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ప్రముఖ సైకాలజిస్ట్ గుడిబోయిన పూర్ణచందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పూర్ణచందర్ మాట్లాడుతూ.. ఇంటర్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధన కోస విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలన్నారు. అనంతరం జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి సమ్మెట సత్య నారాయణ మాట్లాడుతూ.. అధ్యాపకులు వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ ఏడాది జరగనున్న వార్షిక పరీక్షల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. సైకాలజీ పూర్ణచందర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాళ్లు పొక్కుల సందానందం, నాయిని వీరేందర్, లైబ్రేరియన్ పెండ్లి అశోక్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ స్వాతి పాల్గొన్నారు.

బాల్యవివాహం నిలిపేసిన అధికారులు

నర్సింహులపేట: మండల కేంద్రంలో పెద్దల సమక్షంలో జరుగుతున్న బాల్య వివాహంను సమాచారం మేరకు బుధవారం అధికారులు నిలిపివేశారు. బాలికకు వివాహం చేస్తున్నట్లు 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయడంతో చైల్డ్ హెల్త్ లైన్, పోలీస్, ఐసీడీఎస్ శాఖల అధికారులు తక్షణమే సంఘటన స్థలం చేరుకొని వివాహం నిలిపివేశారు. అనంతరం ఇరువురు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్త్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి వెంకటేష్‌గౌడ్, సూపర్‌వేజర్ కల్యాణి, కేస్ వర్కర్ అనిల్ , శ్రీలత, హెచ్‌సీ కృష్ణ, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

డోర్నకల్: కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ అనుబంధ సంస్థ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం కోరాడు. బుధవారం సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు గునిగంటి రాము, వెంకటేశ్వర్లు, పున్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం ఎత్తివేసే కుట్ర



మాట్లాడుతున్న వీరన్న

నెహ్రూసెంటర్: దేశ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వలసలు పోకుండా తీసుకువచ్చిన మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్రంలోని మోదీ సర్కార్ కుట్రలు చేస్తుందని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా కార్యాలయంలో బుధవారం సంఘ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వీరన్న మాట్లాడుతూ.. ఉపాధిహామీ పథకాన్ని రద్దు చేస్తే లక్షలాది మంది గ్రామీణ ప్రజలు ఉపాధికి దూరమవుతారన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కోట్ల రూపాయల రాయితీలు, అప్పులను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వానికి ఉపాధి పథకానికి మాత్రం నిధుల కొరత అని మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు. ఏడాదికి రెండు వందల రోజుల పనిదినాలు కల్పించాలని, రోజుకు కూలి రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు సత్యం , కట్టయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్



నర్సింహులపేట: మండలంలోని జయపురం, కౌసల్యదేవిపల్లి శివారు అకేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న 10ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై సతీష్ బుధవారం తెలిపాడు. అక్రమంగా రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించాడు. కార్యక్రమంలో తహసీల్దార్ వివేక్, ఆర్ఐ సైదులు, హెచ్‌సీ కృష్ణ, పీసీలు రవి, విజయ్, రమేష్ పాల్గొన్నారు.

అనాథ వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎస్సై

దంతాలపల్లి: మండల కేంద్రంలో గల బాలవికాస కార్యాలయంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 50మంది అనాథ వృద్ధులకు స్థానిక ఎస్సై రమేష్‌బాబు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సంస్థ సేవలు అభినందనీయం అన్నారు. అనాథలకు సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. సంస్థకు పోలీసుల సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. పేదవారిని, అనాథ పిల్లలను, వృద్ధులను స్వచ్ఛంద సంస్థలు, యువత ముందుకు వచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యాక్రమంలో జన వికాస అధ్యక్షుడు మారేటి, సంస్థ సభ్యులు సుకన్య, శోభ, స్వర్ణలత, స్వరూప, యాకలక్ష్మి పాల్గొన్నారు.

యాత్రను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న సీతయ్య

దంతాలపల్లి: భారత్ వికసిత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాప సీతయ్య అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రధాని మోదీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే మరోసారి కేంద్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకువస్తాయని ఆశాభావం వ్యక్తం చేశాడు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, డోర్నకల్ అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసరి మురళీ, మండల ఉపాధ్యక్షుడు అల్లం సాయి, మండల మహిళా అధ్యక్షురాలు సరెడ్డి రాణిరెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు ఆత్మీయ సమావేశం

డోర్నకల్: స్థానిక జైన్‌భవన్‌లో నేడు హిందు బంధువుల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు రామజన్మభూమి తీర్థ క్షేత్ర అయోధ్య డోర్నకల్ కన్వీనర్ సునీల్ పాట్ని తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అయోధ్యలో జనవరి 22న జరిగే శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని నేడు జైన్‌భవన్‌లో ఆహ్వాన పత్రికలు, దేవుని పటాలు, శ్రీరాముడి అక్షింతలు వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

స్థలం కేటాయించాలి

గార్ల: భవన నిర్మాణ కార్మికులకు గార్లలో అడ్డాకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం గార్లలో ధర్నా నిర్వహించారు. ఈధర్నాను ఉద్దేశించి సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు మాట్లాడారు. కార్మికుల కోసం అడ్డాకు స్థలం కేటాయించాలని పంచాయతీ అధికారులను డిమాండ్ చేశారు. ధర్నాలో కార్మికులు జడ శ్రీను, సావిటి వీరయ్య, మౌలానా, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలకు శిక్షణ

పెద్దవంగర: 18ఏళ్లు నిండిన యువత తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఏఎల్ఎంపీలు అనిల్, సుధాకర్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సూపర్‌వైజర్లతో పాటు బీఎల్‌ఓలకు ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వచ్చే నెల 5వరకు కొత్త దరఖాస్తులకు స్వీకరించాలని పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టి ఓటు నమోదుకు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ లస్కర్, జూనియర్ అసిస్టెంట్ శిరీష, యుకుబ్ పాషా పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ వితరణ

గార్ల: హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న గంగావత్ వెంకన్న పెద్దకిష్టాపురం హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం స్టడీ మెటీరియల్‌ను అందజేశాడు. కార్యక్రమంలో హెచ్‌ఎం మోహన్, ఉపాధ్యాయులు అబ్దుల్లా, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

భూమిలోకి కూరుకుపోయిన చేతిపంపు



మహబూబాబాద్ రూరల్: మండలంలోని కంబాలపల్లి గ్రామంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న చేతి పంపు భూమిలోకి కూరుకుపోయి స్థానిక ప్రజలు దానిని వినియోగించుకోలేక అవస్థలు పడుతున్నారు. ఎంత వేసవి కాలంలో అయినా చేతి పంపులో నీరు ఉంటుందని, అది భూమిలోకి కూరుకుపోవటంతో నీళ్లు పట్టుకోలేక ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. చేతిపంపునకు మరమ్మతులు చేసి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, డాక్టర్ ఉమా దంపతులను జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాత్రి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాళ్ల లక్ష్మీనర్సింహారావు, సంఘం మండల అధ్యక్షుడు భువనగిరి గిరిధర్ గుప్తా పాల్గొన్నారు.

వింత వ్యాధితో సంచరిస్తున్న శునకాలు



బయ్యారం: ఒంటి నిండా వింత వ్యాధితో మండల కేంద్రంలో సంచరిస్తున్న శునకాలు స్థానికులను భయపెడుతున్నాయి. ఈ వ్యాధి ఒక కుక్క నుంచి మరో కుక్కకు విస్తరిస్తుండడంతో ఎవరికైనా ఇలాంటి వ్యాధి వ్యాప్తి చెందుతుందో అని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. వ్యాధి సోకిన కుక్కలను ఊరికి దూరంగా తరలించాలని స్థానికులు కోరుతున్నారు. కాగా ఈ విషయంపై బయ్యారం పశువైద్యాధికారిణి ఇందిరా ప్రియదర్శిణిని వివరణ కోరగా గజ్జి మూలంగా ఊర కుక్కలకు ఇలాంటి వ్యాధి సోకుతుందని వ్యాధి సోకిన కుక్కలకు దూరంగా ఉండాలన్నారు. పెంపుడు కుక్కలను వ్యాధి సోకిన కుక్కలు కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

రాజ్యాధికారం కోసం ఏకమవుదాం



సమావేశంలో పాల్గొన్న ఆదివాసీలు

గూడూరు: రాజ్యాధికారంలో వాటా కోసం ఆదివాసులంతా ఏకమవుదామని దండకారణ్య పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సోడే వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండలంలోని దామరవంచ, జగన్నాయకులగూడెం సమీప సమ్మక్క–సారలమ్మ గద్దెలు (చింతలగట్టు) వద్ద బుధవారం ఆదివాసుల సమావేశం నిర్వహించారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనేతరులు పెద్ద ఎత్తున వలసలు వస్తున్నారని, వారిని అడ్డుకోవల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అన్నారు. గూడూరు, మహబూబాబాద్, బయ్యారం, మండలాల్లో ఉన్న గిరిజనులు సాగు చేస్తున్న జంగు సిపాయి బిల్లా నంబర్ లేని భూములకు తక్షణమే పట్టాలివ్వాలని కోరారు. అదేవిధంగా ఫిబ్రవరి 21నుంచి 24 వరకు చింతలగట్టు వట్టివాగు సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రభుత్వం రూ.30 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దారం సిద్దు, వీరస్వామి, లక్ష్మయ్య, సహదేవులు, భద్రయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

రేపు నవకలశ ఆరాధన అభిషేక మహోత్సవం

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామంలోని శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ధనుర్మాస పూజలు జరుగుతున్నాయని నామిరెడ్డి జాయింట్ ఫ్యామిలీ ట్రస్ట్ చైర్మన్ నామిరెడ్డి సీతారాంరెడ్డి, హేమేంద్రాదేవి, ట్రస్ట్ సభ్యులు హరీశ్‌రెడ్డి, శ్వేత, బిల్లా నీలిమ, హర్షవర్ధన్ రెడ్డి బుధవారం తెలిపారు. ఇందులో భాగంగ రేపు శుక్రవారం నవకలశ ఆరాధన అభిషేక మహోత్సవం, అలంకారసేవ ఉంటందన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



మరిపెడ రూరల్: మరిపెడ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అనంతరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు



హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది

మహబూబాబాద్: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ భగవాన్‌రెడ్డి హెచ్చరించాడు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం రోడ్డులో గల ప్రభుత్వ భూముల తోపాటు స్మృతివనంకు కేటాయించిన స్థలంలో తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. సందర్భంగా తహసీల్దార్ భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ భవనాలు ఇతరత్రా అవసరాలకు ప్రభుత్వ భూమి అవసరం ఉందన్నారు. ప్రజలు అర్థం చేసుకుని ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకోవద్దన్నారు. కబ్జాకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.

అభాగ్యులకు చేయూతనందించాలి



సరుకులు పంపిణీ చేస్తున్న సంస్థ నిర్వాహకులు

మరిపెడ రూరల్: ప్రతి ఒక్కరూ అభాగ్యులకు చేయూతనందించాలని బాలవికాస స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ లతారెడ్డి అన్నారు. మరిపెడ మండల కేంద్రంలోని బాలవికాస భవన్‌లో అనాథ వృద్ధుల ఆదరణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మరిపెడకు చెందిన దాత సూర్య ఫర్టిలైజర్ యాజమాని ఉప్పల కృష్ణ మూర్తి, సీతామహాలక్ష్మీ దంపతులు అందించిన సహకారంలో మూడు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు, దుప్పట్లను అనాథ వృద్ధులకు బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ట్రంకు పెటిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాలవికాస ప్రోగ్రాం మేనేజర్లు లతారెడ్డి, లూద్‌మారెడ్డి, ఎంపీపీ గుగులోతు అరుణ, జెడ్పీటీసీ తేజావత్ శారద, మండల కోర్డినేటర్ ఉపేంద్ర పాల్గొన్నారు.

గోదాదేవికి మంగళహారతులతో స్వాగతం



మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

మహబూబాబాద్ రూరల్: ధనుర్మాస వ్రత మహోత్సవ పూజల్లో భాగంగా పట్టణంలోని శ్రీసీతారామచంద్ర స్వామివారి దేవాలయంలో గోదాదేవి అమ్మవారికి మహిళలు బుధవారం మంగళహారతులతో స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎంవీ.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో గోదారంగానాథులు, శ్రీపద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామివారికి పూజలు చేసి భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. భక్తులతో ఆలయంలో సందడి నెలకొంది.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



గార్ల: సీహెచ్‌సీలో కేక్ కట్ చేస్తున్న వైద్యులు



డోర్నకల్: మోడల్ స్కూల్‌లో..

గార్ల: గార్ల సీహెచ్‌సీలో సెమీ క్రిస్మస్ వేడుకలను వైద్యులు, వైద్యసిబ్బంది బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ చింత రమేష్, డాక్టర్ సూర్యకుమారి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ వినీల్‌రెడ్డి, డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ జ్యోతి, స్టాఫ్‌నర్సులు రమ, జ్యోతి పాల్గొన్నారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్: డోర్నకల్ మండలం చిలుకోడు శివారు మోడల్ స్కూల్‌లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ కృష్ణభాను ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.